### కెటిదొడ్డి మండల కేంద్రములో

## గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం

**కెటిదొడ్డి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** మండల కేంద్రములో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణమ్మ ఆదేశాల మేరకు ఈ నెల 6 నుండి 14 వరకు భారతీయ జనతా పార్టీ కార్యక్రమాలను ప్రతి గ్రామంలో నిర్వహించాలని పిలుపునిచ్చిన సందర్భంలో బిజెపి మండల అధ్యక్షుడు శ్రీపాదరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేయడమైంది నేడు అంబేద్కర్‌జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఒకరోజు ముందు శుద్ధి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైంది. అందులో భాగంగా కెటిదొడ్డిమండల కేంద్రములో అంబేద్కర్ విగ్రహాన్ని బిజెపి నాయకులు శుద్ధి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శ్రీపాదరెడ్డి,ప్రధానకార్యదర్శి మైలగడ్డ రాములు,డి.వీరేష్, గోవిందు,ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ముని, ఎమ్మార్పీఎస్ సీనియర్‌నాయకులు ఎం.హనుమంతు కోళ్ళ రంగప్ప, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసిన బిజెపి నాయకులు

## జయంతిని ఘనంగా జరుపుకోవాలి

**జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి పత్తి గోపాల్**

**గండీడ్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతిని సోమవారం ఘనంగా జరుపుకోవాలని జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి పత్తి గోపాల్ ఒక ప్రకటన లో తెలిపారు. సోమవారం అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా మహమ్మదాబాద్ మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చిత్రపటానికి ఉదయం 9 గంటలకు పూలమాల అలంకరణ అనంతరం బైక్ ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. ఇక్కడ నుంచి బైక్ ర్యాలీ బయలుదేరి 9:30 గంటలకు మోకార్లాబాద్, 9.45 గంటలకు మంగంపేట, 10 గంటలకు చౌదర్పల్లి, 10:30 గంటలకు నంచర్ల, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో పరిష్కరణ అక్కడి నుంచి నంచర్ల, 11 గంటల వరకు జూలపల్లి లో గల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల ఆవిష్కరణ అనంతరం గండీడ్ మండలంలోని రంగారెడ్డి పల్లి లో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ప్రజలు ప్రతి గ్రామంలో ఘనంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## సిఐటియు ఆధ్వర్యంలో బైక్ యాత్ర

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** శ్రమ దోపిడీ నిరసిస్తూ, సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా సామాజిక సమానత్వం సాధించాలని శ్రమకు తగ్గ వేతనము అందించాలని కోరుతూ ఆదివారం సీఐటీయూ ఆధ్వర్యంలో నారాయణ పేట మండలం గడ్డమీద అప్పక్‌పల్లి గ్రామం నుండి నారాయణపేట జిల్లా కేంద్రముకు బైక్ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బల్ రామ్, అంజిల్లయ్య గౌడ్ మాట్లాడుతూ 2025 ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 14 వరకు తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయ సాధన క్యాంపియన్ నిర్వహించాలని సిఐటియు పిలుపునిచ్చిందన్నారు. అందులో భాగంగా నారాయణపేట జిల్లాలో వివిధ మండలాల కేంద్రాల్లో సామాజిక సమానత్వ కోసం కనీస వేతనం 26 వేలు అమలు కోసం సభలు, సమావేశాలు,సెమినార్లు నిర్వహించడం జరిగిందన్నారు .మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి భారత కార్మిక ఉద్యమ నేత బిటి రణదీవే వర్ధంతి విమల రణదీవే జయంతిలను నిర్వహించడం జరిగిందన్నారు.అందులో భాగంగా నేడుసామాజిక సమానత్వ కోసం శ్రమ దోపిడీ అంతం కోసం బైక్ యాత్ర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మనువాద సిద్ధాంతాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేయాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నదన్నారు.ఈకార్యక్రమంలో బాలమణి, కాశీనాథ్, డి.కృష్ణయ్య, భీమ్సేన్, భీమేష్ మొగులయ్య, నరహరి, పవన్ కుమార్ రాములు, దస్తప్పలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నిడుగుర్తి శంకర్, ఆశ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## అంబేడ్కర్ ఆశయాలను నెరవేరుస్తున్నది బిజెపియే

**రాష్ట్ర బిజెవైఎం అధ్యక్షుడు సేవెళ్ళ మహిందర్**

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఆశయాలను నేర వెరుస్తున్నది కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వమేనని బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేరెళ్ళ మహిందర్ అన్నారు. ఆదివారం నారాయణ పేట జిల్లా కేంద్రంలో బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి దేవేందర్‌తో పాటు జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బి.కృష్ణ ,బిజెపి సీనియర్ నాయకులు టి.ఆశప్ప, బిజెపి జిల్లా కార్యదర్శి సుజాత, పట్టణ బిజెపి అధ్యక్షుడు పి. వినోద్,ఎస్సీ మోర్చా నాయకులు శుద్ధి చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షి స్తున్నది బిజెపి పార్టీ మాత్రమే అన్నారు. చంకలో రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పెట్టుకొని రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు మరింత చేరువై రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపిని అధికారం లోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం లబ్ధిదారులకు నరేంద్ర మోడీ అందిస్తున్న సంక్షేమ పథకాలను అందరికీ అందేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామంలోని ఎస్సీ వాడల్లో పార్టీ ముఖ్యనాయకులు, బూత్ కమిటీల అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేసి పార్టీ పటిష్టతకు కావలసిన అంశాలను చర్చించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

## పెబ్బేరు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా దేవరశెట్టి మహేష్

**పెబ్బేరు,ఏప్రిల్13 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణ ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడి కోసం ఆదివారం పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఎన్నికలు నిర్వహించగా 496 ఓట్లు పోలింగ్ కాగా డి.మహేష్ కుమార్ 182 ఓట్లతో గెలిచారు. ఈ నెల 3న ఎన్నికల కోసం 8 మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా 5వ తేదీన ఇద్దరు అభ్యర్థులు విత్‌డ్రా చేసుకున్నారు.దీంతో 6గురి అభ్యర్థుల మధ్య పోటీవాతావరణం నెలకొంది.ఎవరికి వారు ప్రచారంచేసి ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలు చేశారు.చివరగా ఆదివారం జిల్లాఎన్నికలసంఘం నిర్వాహకులు బాదంవెంకటేష్, బుస్స రమేష్, సింగయ్య శెట్టిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా దేవర శెట్టి మహేష్ ఎన్నికయ్యారు. పెబ్బేరు పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భద్రతా చర్యలు చేపట్టారు. పోటీదారులైన ఎస్.రమేష్ కుమార్‌కు 150 ఓట్లు, బి.రవి కుమార్ కు 89, బి.విజయుడుకు 38, ఆర్.నవీన్ కుమార్ కు 26, ఎన్.రాజశేఖర్‌కు 4,నోటాకు1, చెల్లని ఓటు ఒకటి నమోదయ్యాయి. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థికి ఎన్నికల నిర్వాహకులు నియామకపత్రం అందజేశారు. పట్టణ ఆర్యవైశ్య సభ్యులంతా కలిసి మహేష్ కుమార్, రాధిక దంపతులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డి.మహేష్ కుమార్ మాట్లాడుతూ ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరనీ కలుపుకొని వాసవి మాత ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో పెబ్బేరు పట్టణ ఆర్యవైశ్యులు, మహిళలు పాల్గొన్నారు.



నూతన అధ్యక్షుడు సన్మానం చేసిన సంఘం నాయకులు

## ఎంబిబిఎస్ పట్టా ప్రధానం..

**మక్తల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** మక్తల్ మండలంలోని కర్ని గ్రామానికి చెందిన జి. పావని ఇటీవల మహబూబ్ నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ వైద్య విద్యను పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆమెకు ఇటీవల ఎంబిబిఎస్ పట్టాను ప్రధానం చేశారు. మారుమూల గ్రామానికి చెందిన జి.పావని చిన్నతనం నుంచి కష్టపడి చదువుతూ ఉన్నత విద్యను పూర్తి చేసి ఎంబిబిఎస్ పట్టాను అందుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జి.పావనితో పాటు ఆమె తల్లిదండ్రులైన మాజీ ఎంపిటిసి జి. చిన్న రంగప్ప, సులోచనమ్మలను ప్రత్యేకంగా అభినందించారు.

# మైనర్లు డ్రైవింగ్ చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** మైనర్లు డ్రైవింగ్ చేసే చట్టపరంగా చర్యలు తప్పవని ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మైనర్లు వాహనాలు నడిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు తెలిపారు. ఆదివారం నారాయణ పేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ పై, రోడ్డు భద్రత నియమాలపై ట్రాఫిక్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు మాట్లాడుతూ ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపరాదని వాహనాలు నడిపితే వాహన యజమాని (తల్లిదండ్రుల) పై కేసులు నమోదు చేయడం జరుగుతుందని జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. మైనర్ వాడిన వాహనం యొక్క రిజిస్ట్రేషన్ రద్దు చేయవచ్చని, 18 ఏళ్లు నిండిన తర్వాత వచ్చే లైసెన్స్‌ని కూడా ఆలస్యం కావచ్చు అని చెప్పారు. ఇది భద్రతాపరంగా తీవ్రమైన విషయం అందుకే తల్లిదండ్రులు, గార్డియన్లు కూడా బాధ్యత ఉండాలని కోరారు. వాహనదారులు రోడ్డు ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అవి ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని, రోడ్డు సూచికలను గమనిస్తూ వాహనాన్ని నడపాలని, డ్రైవింగ్ చేసే సమయంలో వేగ పరిమితిని కచ్చితంగా పాటించాలని తెలిపారు. డ్రైవింగ్ చేయడంలో పూర్తి జాగ్రత్త చూపాలని, ఫోన్ మాట్లాడడం చేయడం, డ్రైవింగ్ పోటీలు వద్దు అని మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని మలుపుల వద్ద స్లాగా నడపాలని, కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని, బైక్ నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఓవర్ టెక్ చేసే ముందు స్పష్టంగా చూసి అవసరమైతే మాత్రమే ఓవర్ టెక్ చేయాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని తెలిపారు. పై జాగ్రత్తలు పాటిస్తే చాలావరకు రోడ్డు ప్రమాదాలు నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.



మైనర్లకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

## పగలు రాత్రి తేడా లేకుండా వెలుగుతున్న విధి దీపాలు

**నవాబుపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** విద్యుత్ అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగా పట్టపగలే వీధి దీపాలు వెలుగుతూ వారి నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్నాయి. మండల పరిధిలోని కోచూరు గ్రామంలో అక్కడక్కడ విద్యుత్ దీపాలు పట్టపగలు కూడా వెలుగుతూనే ఉన్నాయని సమాచారం తీసుకోగా కొన్ని వీధిలైట్లకు డైరెక్ట్ కనెక్షన్ ఉన్నాయని ఎందుకలా డైరెక్ట్ కనెక్షన్ ఇవ్వాల్సి వచ్చిందో ఏఈ కి తెలియాలి.దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీధి దీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను విద్యుత్ సిబ్బంది పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. మండలంలో చాలా గ్రామాల్లో వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. పగలు,రాత్రి తేడా లేకుండా వెలుగుతుండడంతో వందలాది యూనిట్లు విద్యుత్ వృథా అవుతున్నది. ఫలితంగా విద్యుత్ శాఖ గ్రామ పంచాయతీలు తీవ్రంగా నష్టపోతున్నాయి. ప్రత్యేక లైన్‌లు ఆన్ ఆఫ్ స్విచ్‌లను ఏర్పాటు చేస్తేనే ఈ సమస్యకు పరిష్కారం అవుతుంది. ప్రభుత్వం నిరంతరం విద్యుత్‌ను అందించడానికి వేల కోట్లు వెచ్చిస్తున్నా విద్యుత్‌ను ఆదా చేయాల్సిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పంచాయతీ ఆదాయం, జనాభా మేరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయగా రాత్రి పూట ఆన్ చేసి ఉదయం పూట ఆఫ్ చేయాలి కానీ అలా జరగడం లేదు. దీంతో గ్రామ పంచాయతీలకు వేల రూపాయల బిల్లులు వస్తున్నాయి. అధికారులు స్పందించి గ్రామాలలో వీధిలైట్లకు ప్రత్యేక లైన్ వేసి ఆన్ ఆఫ్ స్విచ్‌లను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు

## ముదిరాజ్ లంత రాజకీయంలో రాణించాలి

**ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు శరబ్ నాగరాజు**

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** ముదిరాజ్‌లంతా ఐక్యంగా ఉండి రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు సరబ్ నాగరాజు, దామరగిద్ద మండలం పిఎసిఎస్ అధ్యక్షులు పుట్టి ఈదప్ప అన్నారు. ఆదివారం దామరగిద్ద మండల కేంద్రంలో హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని 2025 ముదిరాజ్ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముదిరాజుల్లో ఐక్యత లేని కారణంగానే అన్ని రంగాల్లో వెనుకబడి వెనుకబడ్డామన్నారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు అధిక జనాభా ముదిరాజులు ఉన్నప్పటికీ రాజకీయాల్లో రాణించలేక పోతున్నామన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా ముదిరాజ్ కులాన్ని పట్టించుకున్న పార్టీలు లేవు అన్నారు. ముదిరాజ్ కులం బాగుపడాలంటే బీసీ డీ గ్రూపు నుండి బీసీ ఏ గ్రూపులోకి చేర్పించడంతోనే సాధ్యమన్నారు. ముదిరాజులను ఓటు కోసం వాడుకుని ఇతర కులాల వారు బాగుపడుతున్నారు అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. పార్టీలకన్నా ముదిరాజ్ కులమే మిన్న అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు లక్ష్మీకాంత్, మేకలి హనుమంతు, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు మొగులప్ప, సత్యనారాయణ, మాణిక్యప్ప, నీలి. వెంకట్ రాములుతో బాటు ఆయా గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముదిరాజ్ నాయకులు

## రాజీవ్ యువ వికాసం పథకానికి నేటి వరకు దరఖాస్తుల స్వీకరణ

**ఉప్పునుంతల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** ప్రజా పాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు చేసుకునే వారికి నేటితో దరఖాసులు స్వీకరణ ముగియనున్నట్లు ఎంపిడిఓ మోహన్‌లాల్ తెలిపారు.ఇప్పటివరకు మీసేవల ద్వారా ఆన్లైన్ చేసుకున్న వారు దరఖాస్తు జిరాక్స్‌కాపీలను మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉన్న ప్రజాపాలన కేంద్రంలో సమర్పించాలని ఎంపీడీఓ వివరించారు. నేటితో ముగియడంతో దరఖాస్తులను సాయంత్రం ఐదు గంటల వరకు ఆన్‌లైన్ గాని, ఆఫ్‌లైన్ గాని చేసుకునే విధంగా పంచాయతీ కార్యదర్శులు యువకులకు అవగాహన కల్పించాలని ఎంపీడీఓ కోరారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ప్రజాపాలన ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకంతో ఉపాధి పొందేందుకు దోహద పడుతుందని నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్ రెడ్డి అన్నారు. మండలంలోని యువకులకు ఉపాధి అవకాశం కల్పించేందుకు ప్రజా పాలన ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం మండల యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నిరుద్యోగ సమస్య పరిష్కరించేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానిస్తే, బీజేపీ అదరించింది

**బీజేపీ ఓబీసీ సెల్ చైర్మన్ ఆనంద్ గౌడ్**

**గద్వాల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** అంబేద్కర్‌ని అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, అంబేద్కర్‌ని గౌరవించిన పార్టీ భారతీయ జనతా పార్టీ అ పార్టీ ఓబీసీ సెల్ చైర్మన్ ఆనంద్ ఆదివారం గద్వాలలో అన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తుంది ఒక్క బీజేపీ పార్టీనే అన్నారు. అంబేద్కర్ ను ఎన్నికల్లో ఒడగొట్టి" ఆయనను అవమానించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. అంబేద్కర్ పేరు ఎత్తే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. గద్వాల పట్టణంలోని అంబేద్కర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా గంజి పేట లో అంబేద్కర్ విగ్రహానికి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో నీటితో శుద్ధిచేసి స్మరించుకున్నారు. అంతకు ముందు బూతు అధ్యక్షులతో కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ని ఎలా మోసం చేసిందో, బిజెపి పార్టీ అంబేద్కర్ ఆశయ సాధనకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డికె. స్నిగ్ధా రెడ్డి, రవి కుమార్ ఎక్బోటే, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకట రాములు, అక్కల రమాదేవి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవాదాస్, అసెంబ్లి కి పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివా రెడ్డి ,మహిళ మోర్చా నాయకురాలు స్వప్న, బిజెపి నాయకులు చిత్తారి కిరణ్, గంజి పేట బూతు అధ్యక్షుడు తిమ్మన్నా, శంకర్, డబ్బిలేటి నరసింహ, శ్యాంరావ్, మోహన్ రెడ్డి, బూతు అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసిన బీజేపీ నాయకులు

## రజతోత్సవ మహాసభను విజయవంతం చేయండి : మాజీ ఎమ్మెల్యే

**మక్తల్ టౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** స్థానిక పట్టణంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసంలో జరిగిన సమావేశంలో వరంగల్‌లో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ స్థాయిలో ముఖ్య నాయకులు కార్యకర్తలు వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకుల సమావేశంలో ఏప్రిల్ 27న వరంగల్‌లో జరగబోయే రజోత్సవ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి పల్లె నుండి ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున కౌన్సిలర్లు మాజీ జడ్పిటిసిలు, ఎంపిటిసిలు వివిధ గ్రామాల పార్టీల అధ్యక్షులు మాజీ సర్పంచ్‌లు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మక్తల్ మాజీ మార్కెట్ చైర్మేన్ పి.నర్సింహా గౌడ్, మైపాల్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ జగ్గలి రాములు, టిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు జుట్ల చిన్న హనుమంతు, వివిధ మండలాల నుంచి వచ్చిన జెడ్పిటిసి, మాగనూరు మండల అధ్యక్షులు కె.ఎల్లారెడ్డి,బండారి ఆనంద్, జుట్ల సాగర్ , సుతారి రవి,తదితరులు పాల్గొన్నారు.



రజతోత్సవ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం

## ఇండియన్ ఆర్మీకి ఎంపికైన యువకులకు సన్మానం

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** ఇండియన్ ఆర్మీకి ఎంపికైన 14 మంది యువకులను మరియు శిక్షణ ఇచ్చిన కావలి మహేష్‌ను అభినందిస్తూ ఆదివారం దామరగిద్ద మండల కేంద్రంలో వన్నాడి వెంకటప్ప ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశసేవ కోసం యువత ముందుకు వచ్చి ఆర్మీలో చేరిక కావడం అభినందనీయమన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని దామరగిద్ద మండలంలోని యువత ఆర్మీలో చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల గజలప్ప,శెట్టి నాగేందర్,అద్దన్ సాయిరెడ్డి,క్యాసారం సంజీవరెడ్డి, కావలి మొగులప్ప,జల్లప్ప, సత్య నారాయణరెడ్డి, చందు, రాఘవేందర్ గౌడ్, ఇండ్ల మాణిక్ తో బాటు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా ఇసుక రవాణా

**పట్టించుకోని అధికారులు**



అక్రమ ఇసుక రవాణా చేస్తున్న దృశ్యం

**ఊట్కూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** ఊట్కూరు మండల కేంద్రంలోని దంతనపల్లి శివారులో గల వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుంది. ఈ విషయము అధికారులకు తెలిసినా వారి కనుసైగలోనే ఇసుక అక్రమ రవాణా నడుస్తుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాతో ప్రజలను భయభ్రాంతులకు లోను చేస్తున్నారని అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ఉన్నతాధికారులు స్పందించి సరైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఈ విషయం పై ఎస్ఐ కృష్ణంరాజుని వివరణ కోరగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని సమాచారం తెలిస్తే మాకు సమాచారం ఇవ్వాలని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## పూలే అంబేద్కర్ జాతర కమిటీ ఎన్నిక

**ఊట్కూరు,ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** ఊట్కూరు మండలం పరిధిలోని అవుసలోనిపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించబోయే పూలే అంబేద్కర్ జాతర ఉత్సవాలకు ఉట్కూరు మండల కమిటీ ఆధ్వర్యంలో అవుసలోనిపల్లి గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ పూలే,అంబేద్కర్ జాతర కమిటీ అధ్యక్షులుగా వెంకటయ్య ప్రధాన కార్యదర్శిగా భీమేష్ కోశాధికారిగా భాస్కర్, ప్రచార కార్యదర్శులుగా పరుశురాం, ఆకాష్ సహకారదర్శిగా నవీన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొక్కు శంకర్, దశరథ్, నర్సిములు, శ్రీనివాస్, తిమ్మప్ప, రాజు, భరత్ మండల కమిటీ నాయకులు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ఎండలు అధికంగా ఉన్నాయి జాగ్రత్తలు పాటించాలి:డా.స్వప్న

**ఉప్పునుంతల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** ఎండ తీవ్రత అధికంగా ఉందని మండల ప్రజలు ఎండలో బయటకి వెళ్లడం ప్రయాణించడం రద్దు చేసుకోవాలని వైద్యాధికారిణి డా. స్వప్న సూచించారు. ఎండలో ప్రయాణించినప్పుడు వాంతులు, విరేచనాలు వచ్చే అవకాశాలున్నాయని అలాంటప్పుడు ఓఆర్ఎస్ ప్యాకెట్లు తీసుకొని నీళ్లలో కలుపుకొని తాగాలని, వాంతులు, విరేచనాలు అధికంగా పెరిగినప్పుడు వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ సంవత్సరం ఉష్ణోగ్రత అధికంగా ఉందని వేసవి కాలం పూర్తయ్యే వరకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. ఎండల అధికంగా ఉండడం వల్ల తెల్లటి వస్త్రాలు ధరించాలని, రంగు వస్త్రాలు ధరించడం సరికాదని అన్నారు. ఎవరికైనా వెను వెంటనే నీరసం అనిపిస్తే సత్వరమే వైద్యులను సంప్రదించాలని ఆమె సూచించారు.

## తిర్మాలపూర్‌లో సెంటర్ లైట్లు ఏర్పాటు

**ఉప్పునుంతల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** మండలంలోని తిర్మా లాపుర్ గ్రామంలో ఆదివారం సెంటర్ లైట్లు ఏర్పాటు చేసి ప్రారంభించారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా మండల పరిషత్ నిధులచే సెంటర్ లైట్లు ఏర్పాటు చేసినట్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు తెలిపారు.



గ్రామ నడిబొడ్డున సెంటర్ లైట్లు

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

**మక్తల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని కాట్రేవ్‌పల్లిలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణం పనులను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి. గణేష్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా నియోజకవర్గ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా ప్రత్యేకంగా నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. గ్రామంలో రూ.5 లక్షలతో సిసి రోడ్డు, రూ.3 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందన్నారు. పనులు నాణ్యతగా చేపట్టాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో నాయకులు కట్ట సురేష్, గడ్డం నరసప్ప, డి.రాములు, ఓబులేష్, నాగరాజ్, రాజేందర్, కల్లూరి గోవర్ధన్, చెన్నప్ప, రసూల్, లింగప్ప, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పంచలింగాలలో బిజెపి జెండావిష్కరణ



బిజెపి జెండావిష్కరణ చేస్తున్న దృశ్యం

**మక్తల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం మక్తల్ మండలంలోని పంచలింగాలలో బిజెపి జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి జి.బలరాం రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో గత 11 ఏళ్ల కాలంలో గ్రామాల అభివృద్ధికి వేల కోట్ల రూపాయల నిధులను ఖర్చు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనిలోనూ మెజార్టీ నిధుల వాటా కేంద్రానిదే అని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కర్నిస్వామి, ప్రతాప్ రెడ్డి, చీరాల సత్యనారాయణ, లక్ష్మీపతి, బాలరాజు గౌడ్, శివలింగం, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## నేత్ర దానం చేసిన ఆగీర్ గోవర్ధన్



ధృవీకరణ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్,ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** పాలమూరుకు చెందిన వ్యాపార వేత్త ఆగీర్ గోవర్ధన్ (85) నేత్రదానం చేసి మరణాంతరం నలుగురికి చూపును ప్రసాదించి సమాజానికి స్ఫూర్తిగా నిలిచారు. గత ఏడాది మరణించిన గోవర్ధన్ సతీమణి నేత్రదానం చేసి నలుగురికి చూపును ప్రసాదించగా ఆదివారం తన నివాసంలో కన్ను మూసిన గోవర్ధన్ సైతం నేత్ర దానం చేసి ఆదర్శంగా నిలిచారు. మహబూబ్ నగర్‌లోని తెలంగాణ చౌరస్తా వద్ద ఉన్న సూపర్ మార్కెట్ నిర్వహిస్తున్న గోవర్ధన్ తనయులు ఆగీర్ చంద్రశేఖర్, నరేందర్, రాఘవేందర్ లు తమ తండ్రి మరణించిన విషయాన్ని రెడ్‌క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్‌కు సమాచారం అందించారు. ఈ మేరకు ఎల్.వి. ఆసుపత్రి కి చెందిన టెక్నీషియన్ శివ సత్వరమే స్పందించి మృతుడు గోవర్ధన్ ఇంటికి చేరుకొని ఆయన నుంచి కార్నియాను సేకరించి కుటుంబ సభ్యులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. కాగా గతంలో తల్లి నేత్రాలను, తాజాగా తండ్రి నేత్రాలను దానం చేసిన ఆగీర్ కుటుంబ సభ్యులను రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ అభినందించారు. మరణాంతరం ప్రతి ఒక్కరూ నేత్ర దానం చేసి నలుగురికి చూపును ప్రసాదించాలని కోరారు. నేత్ర దానం చేసేందుకు ముందుకు వచ్చేవారు 9666900900 కు సంప్రదించాలని కోరారు.

## యువకుడు ఆత్మహత్య

**గండీడ్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** జీవితంపై విరక్తి చెంది మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గండీడ్ మండలం జంగం రెడ్డిపల్లి గ్రామంలో జరిగింది. మహ్మదాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. జంగం రెడ్డి పల్లి గ్రామానికి చెందిన కోస్గి ఆనంద్ (24) ఒంటరిగా జీవిస్తు మనస్థాపానికి గురై జీవితం పై విరక్తి చెంది గత కొంతకాలంగా మద్యానికి బానిస అయ్యాడు. అదే క్రమంలో ఆదివారం మృతుడు ఆనంద్ జంగం రెడ్డి పల్లి గ్రామ శివారులోని ఓ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని, మృతుడి అక్క ఈటె యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ ప్రదాత బిందేశ్వరి ప్రసాద్ మండల్ 43వ వర్ధంతి



వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**జడ్చర్ల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** బీసీ రిజర్వేషన్ ప్రదాత బిందేశ్వరి ప్రసాద్ మండల్ 43వ వర్ధంతిని పురస్కరించుకుని జడ్చర్ల మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో అయన చిత్రపటానికి బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ వెనకబడిన తరగతుల రెండవ కమిషన్ చైర్మన్ బిందేశ్వరి ప్రసాద్ మండల్ నివేదిక ఆధారంగానే 1993నుండి బిసిలకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో రిజర్వేషన్లు అమలయ్యాయని తెలిపారు. బిపి మండల్ నివేదికలోని మిగతా 39 సిఫారసులను అమలు చేస్తేనే బీసీలకు, ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు, ఉపాధి విద్య, రాజకీయ, పారిశ్రామికరంగాలలో కూడా రిజర్వేషన్లు అమలు అవుతాయనిఅప్పుడే ప్రజాస్వామ్య స్ఫూర్తికి విలువ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బాగి కృష్ణయ్య, ఫకీర్ హక్కుల సంఘము రాష్ట్ర అధ్యక్షులు ఫకీర్, జహంగీర్ పాషా, వడ్లని శేఖర్ యాదవ్, బీసీ జాగృతి సేన నాయకులు బొల్లెమోని నిరంజన్, గొడుగు నర్సిములు, గోపాల్, శివ రాములు, వెంకటేష్, చెన్నయ్య, గోనెల రాధాకృష్ణ, రంగయ్య మహారాజ్, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి టిప్పర్‌ను ఆపినందుకు యువకులపై దాడి

**నవాబుపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** అతివేగంగా వస్తున్న టిప్పర్ను ఆపి అడిగినందుకు టిప్పర్ యజమాని కుమారుడు కలిసి యువకులపై దాడి చేసి తలకు, చేతులకు గాయపరిచిన ఘటన మండల పరిధిలోని కారూరు గ్రామంలో చోటుచేసుకుంది. కారు గ్రామానికి చెందిన వడ్ల శివకుమార్, కావలి శ్రీనివాసులు ఇద్దరు కలిసి వారి వ్యవసాయ పొలం నుండి ఇంటికి తిరిగి వెళుతుండగా అటుగా వెళుతున్న మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కల్మకల్లా యాదయ్య టిప్పర్ మట్టి నింపుకొని అతివేగంగా రావడంతో గమనించిన యువకులు టిప్పర్ను ఆపి వేగంగా ఎందుకు వెళ్తున్నావ్ అని అడిగారు. టిప్పర్ నడుపుతున్న యాదయ్య కిందికి దిగి యువకులపై బూతు మాటలతో ముగ్గురు మధ్యన వివాదానికి దారితీసింది.వడ్లశివకుమార్ తలకు గాయమై రక్తస్రావం అయింది. శ్రీనివాసులు కూడా యాదయ్య కుమారుడు శ్యాంసుందర్ దాడి చేయగా ఇద్దరికీ గాయాలు అయ్యాయి. క్షతగాత్రులు ఇద్దరు పోలీస్ స్టేషను సంప్రదించగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అదే రోజు కల్మకల్ల యాదయ్య, శివకుమార్, శ్రీనివాసులపై నా టిప్పర్ను ఆపి బూతులు మాట్లాడి నాపై కూడా ఇద్దరు దాడి చేశారని ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు.

పూలే ,అంబేద్కర్ జాతర విజయవంతం చేయండి

## కరపత్రం విడుదల చేసిన మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్



కరపత్రం విడుదల చేస్తున్న మాజీ మంత్రి

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** హన్వాడలో నిర్వహించే ఫూలే అంబేద్కర్ జాతరను విజయవంతం చేయాలని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ కోరారు. హన్వాడ మండల ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలో ఏప్రిల్ 26వ తేదీన నిర్వహించనున్న అంబేద్కర్ జాతర కరపత్రాన్ని మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ అధ్యక్షులు మునిమోక్షం రాజు, కమిటీ పెద్దలు పెద్దెల్లి జంబులయ్య, కిందింటి కిరణ్, బాలయ్య, యాదయ్య, కాలే యాదయ్య, రాములు, రామచంద్రయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

## క్లబ్ సేవలను ముందుకు తీసుకెళ్లాలి

**కల్వకుర్తి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకువెళ్లాలని క్లాస్మేట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు వాస రాఘవేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్‌లు కోరారు. ఆదివారం కల్వకుర్తిలో కల్వకుర్తి డివిజన్ క్లాస్మేట్ క్లబ్ కోశాధికారిగా గుబ్బ కిషన్‌ను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకోవాలని ఆసక్తి ఉన్న ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి క్లాస్మేట్ క్లబ్ చేయూతనందిస్తూ వారి ఉన్నత విద్య కోసం కృషి చేస్తుందన్నారు. ఈనెల 23న ప్రపంచ పుస్తక దినోత్సవం ను వివిధ పాఠశాలలో నిర్వహించాలని వాసా రాఘవేందర్, కల్మిచర్ల రమేష్‌లు సూచించారు. క్లబ్ కోశాధికారిగా ఎన్నికైన గుబ్బ కిషన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జిల్లా అధ్యక్షుడు కేబి ప్రసాద్, జిల్లా హెల్త్ కమిటీ చైర్మన్ శ్రీధర్, జిల్లా కార్యదర్శి శోభన్ బాబు, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి

**వెల్దండ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి కుమారుడు అల్వాల్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని అన్నారు. అదేవిధంగా పిల్లల చదువులకై సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట బిజెపి మండల అధ్యక్షులు కుర్మిద్ద యాదగిరి, మాజీ ఎంపీటీసీ సభ్యులు జంగయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు తాడికొండ కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రామస్వామి, జైపాల్ రెడ్డి, రంగరాతి శ్రీశైలం, రవి, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, గెల్వయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.

## భావోజి జాతరలో బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ ఎన్.లింగయ్య

**మద్దూర్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా, ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని కొత్తపల్లి మండలం, తిమ్మారెడ్డిపల్లి వద్ద బావోజి జాతర సందర్భంగా భద్రత ఏర్పాట్లను పరిశీలించిన డిఎస్పీ నల్లపు లింగయ్య పోలీస్ అధికారులకు భద్రతా పరమైన సూచనలు చేయడం జరిగింది. తెల్లవారుజామున తేరు కార్యక్రమం ప్రశాంతంగా జరిగిందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని డిఎస్పి తెలిపారు. జాతరలో దొంగతనాలు ఈవ్‌టీజింగ్ జరగకుండా మఫ్టీలో పోలీసులను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎమర్జెన్సీ సమయంలో ప్రజలకు భక్తులకు అందుబాటులో పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోస్గి సీఐ సైదులు, మద్దూర్ ఎస్సై విజయ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ పేరు ఎత్తే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదు

### గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలను నీటితో శుద్ధి చేసిన బిజెపి పార్టీ

**ఇటిక్యాల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు చెప్పుకునే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదని ఆయనను అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అలాగే అంబేద్కర్‌ను గౌరవించిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా, జిల్లా బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యులు తిమ్మారెడ్డి అన్నారు. సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బిజెపి పార్టీ పిలుపుమేరకు ఉదండాపురం, సాతర్ల, వావిలాల గ్రామాలలోని అంబేద్కర్ విగ్రహాలను నీటితో శుద్ధి చేసి స్మరించుకున్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించనున్నట్లు బిజెపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా, జిల్లా కార్యవర్గ సభ్యులు తిమ్మారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీ 2 సార్లు ఆయనను ఎన్నికల్లో ఓడించి అవమానించిందని కాని బిజెపి పార్టీ అంబేద్కర్ ఆశ య సాధనకు కృషి చేస్తుందని అలాగే జవహర్‌లాల్ నెహ్రూ అంబేద్కర్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేసారని అదేవిధంగా అంబేద్కర్ కు భారత రత్న పురస్కారం ఇవ్వకుండా అవమానించింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో అంబేద్కర్ ఫోటో కూడా పెట్టకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు అవమానించారని కానీ బీజేపీ పార్టీ పూర్వపు జనసంఘ్ మద్దతుతో అంబేద్కర్ పార్లమెంట్ కు ఎన్నికయ్యారని అలాగే అంబేద్కర్ కు భారత రత్న పురస్కారం ఇచ్చి గౌరవించిందని పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో కూడా ఆయన ఫోటో ఏర్పాటు చేసిందని బీజేపీ పార్టీ అంబేద్కర్‌కు సంబదించిన 5 స్థలాలను ఆయన పుట్టిన, చదువుకున్న, మరణించిన స్థలాలలో ఆయన చివరి రోజుల్లో గడిపిన స్థలంలో అలాగే ఆయన బౌద్ధమతం స్వీకరించిన, స్థలాలను పంచతీర్థాలుగా తీర్చిదిద్ది పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి భావి భారత పౌరులకు ఆయన చరిత్ర తెలుసుకునే విధంగా అంబేద్కర్ స్మారక చిహ్నాలు, మ్యూజియంలు ఏర్పాటు చేసింది బీజేపీ పార్టీ అని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బీజేపీ పార్టీ ప్రధాని నరేంద్రమోదీ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు తిమ్మారెడ్డి మండల ఉపాధ్యక్షులు గోవింద్ మండల కార్యవర్గ సభ్యులు కృష్ణ, మహమ్మద్, మహేందర్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



ఉదండాపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి నీటితో శుద్ధి చేస్తున్న బిజెపి మండల నాయకులు

## బహుజన ప్రజలు బీజేపీ,కాంగ్రెస్ మాయలో పడొద్దు!

- రెండు పార్టీల ఎజెండా ఒక్కటే!
- రాజ్యాంగ వ్యతిరేక పార్టీలను ఓడించండి
- రాజ్యాధికారంతోనే బహుజనుల జీవితాల్లో మార్పు
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న



పోస్టర్ విడుదల చేస్తున్న బీఎస్పీ నాయకులు

**ధన్వాడ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** ఆధిపత్య కుల పార్టీలైన బీజేపీ,కాంగ్రెస్ పార్టీల మాయలో బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ ప్రజలు పడొద్దని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న గారు అన్నారు.ఆదివారం నారాయణ పేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పార్టీ నియోజకవర్గ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ నిర్మాణంపై చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో బహుజన ప్రజల ఆత్మగౌరవం బీఎస్పీతోనే సాధ్యమని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒకే నాణేనికి రెండు ముఖాలన్నారు. నిరంతరం బలహీన వర్గాల ప్రజలను ఉచిత పథకాల పేరుతో మోసం చేస్తూ,ఆధిపత్య వర్గాలకు అధికారం ఇస్తున్నాయన్నారు. ప్రజల సంపదను దోచుకొని పేదలను మరింత పేదలుగా మార్చుతున్నాయన్నారు. బహుజనుల జీవితాల్లో మార్పు రావాలంటే బీఎస్పీ ఒక్కటే మార్గమన్నారు. అందుకే బహుజన ప్రజలు ఆధిపత్య కుల పార్టీలను ఓట్లతో ఓడించి బహుజన రాజ్యాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా కార్యదర్శి బండారి చంద్ర శేఖర్,జిల్లా ఉపాధ్యక్షులు చంద్రయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి జుట్ల నరేందర్, మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు తిరుపతి, నారాయణ పేట అసెంబ్లీ అధ్యక్షులు హన్మంతు, కార్యదర్శి సందుల రాజు,ప్రధాన కార్యదర్శి శివ కుమార్, కోశాధికారి రమేష్,మండల అధ్యక్షులు ధానపొల్ల రమేష్, సోషల్ మీడియా ఇంచార్జి అశోక్, బీఎస్పీ నాయకులు కావలి రవికుమార్ యాదవ్,వెంకటన్న ముదిరాజ్, వెంకటేష్, అనిల్, గడ్డం హన్మంతు, ఆశోక్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వ జగత్ రక్షకుడు ఆంజనేయ స్వామి



దీపస్తంభానికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

**బిజినేపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** హనుమంతుడి దయ ఉంటే అన్ని ఉన్నట్లేనని నిత్యం కొలిస్తే హనుమంతుడు అండ దండగా ఉంటారని ఆయన భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారని మాత అన్నపూర్ణేశ్వరి కాశీ విశ్వనాథ పీఠం పీఠాధిపతి స్వామి దుర్గానంద పూరీ మహారాజ్ అన్నారు. శ్రీ సిరిసంపదల భక్తాంజనేయస్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ, నూతన గణపతి, నవగ్రహ, దత్తాత్రేయ, నాగ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొని భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు.బహు బలశాలి హనుమంతుడు. ఆరాధన, సేవాగుణానికి నిలువెత్తు సాక్ష్యం అని రాముల వారిని గుండెల్లో బంధించుకొని, వానర సైన్యాన్ని కూడగట్టి వారధి నిర్మించిన అపర భక్తుడు ఆంజనేయ స్వామి అన్నారు. హనుమంతుని గురించి ఆలోచించగానే ముందుగా గుర్తొచ్చేది ఆయన బలం, ధైర్యం, నిజాయితీ, క్రమశిక్షణ, మానవత్వం,ఆ లక్షణాలు నేటి తరం యువతకు ఆదర్శం కావాలన్నారు. ఆంజనేయస్వామి సంకల్పశక్తిని నేటితరం అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో స్వయంభుగా వెలసిన సిరిసంపదల భక్తాంజనేయస్వామి ఆలయం పుణ్యక్షేత్రంగా వెలుగొందుతుందని తెలిపారు. శ్రీరామ నామస్మరణతో దీపస్తంభ ప్రతిష్ఠాప నశ్రీ సిరిసంపదల భక్తాంజనేయస్వామివారి ఆలయంలో ఆదివారం అర్చకుల మంత్రోచ్చారణ, భక్తుల శ్రీరామనామ స్మరణ మధ్య దీపస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగింది.శాస్త్రోక్తంగా నిర్వహించిన దీపస్తంభ ప్రతిష్టాపనలో వేలాది మంది భక్తులు హాజరై స్వామివారికి తమ మొక్కలను చెల్లించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి శ్రీ సిరిసంపదల భక్తాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు పాల్గొని ప్రతిష్టాపన కార్యక్రమంలో భక్తులతో పాటు పాల్గొన్నారు. అర్చకులు హోమాదులు, మహాపూర్ణాహుతి, యంత్ర స్థాపనము విగ్రహ ప్రతిష్ఠాపనము,అభిషేకములు అలంకారము ,ప్రాణ ప్రతి ష్ఠాపనం మహా సంప్రోక్షణము కుంభాభిషేకము, మహానైవేద్యం, తీర్థప్రసాద వినియోగము ,మహదాశీర్వాదం ఋత్విక్ సన్మానం కార్యక్రమాలను నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో సిరిసంపదల భక్తాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, శ్రీ ఆనందగిరి గోదా సమేత లక్ష్మి వెంకటేశ్వర స్వామి, శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి, శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి, శ్రీ రామలింగేశ్వరస్వామి, శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. భక్తులకు జున్నా శేఖర్‌రెడ్డి అన్న ప్రసాదాన్ని అందించారు. మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి, దుస్స సైదులు, ఇండ్ల శ్రీనివాస్, పులేందర్ రెడ్డి, చిన్నారెడ్డి, హిందు వాహిని యువజన సభ్యులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## మహనీయుడు అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం : ఎంపీ డీకే అరుణ

### మహబూబ్‌నగర్‌లో అంబేద్కర్ విగ్రహ శుద్ధి



మీడియాతో మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** అంబేద్కర్ గొప్ప మేధావి మహనీయుడు అని రాజ్యాంగ స్ఫూర్తితో ఆయన ఆశయాలను కొనసాగించాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్‌లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభించారు. బిజెపి కేంద్ర కమిటీ పిలుపుమేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాలు మండలాలు నియోజకవర్గ కేంద్రాల్లో అంబేద్కర్ విగ్రహ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహాన్ని ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో జిల్లా నాయకులతో కలిసి శుద్ధి చేశారు. విగ్రహం వద్ద దీపారాధన చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ ముఖ్య నాయకులతో కలిసి దీపాలు వెలిగించారు. అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొంగలి శ్రీకాంత్, పార్టీ జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాసరెడ్డి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు పద్మజా రెడ్డి, సాహితీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

### -ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలంలోని వేపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణ, గాంధీ శాంతి సందేశం గడప గడపకు వెళ్ళి వివరించే పాదయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆనంతరం గ్రామంలోని ప్రతి గడప గడపకు వెళ్ళి కరపత్రాలు పంచుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఏ విధంగా అణిచి వేస్తుందో వివరిస్తూ, పాదయాత్ర చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహించని బీసీ కుల గణన చేసి అలాగే ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మన కాంగ్రెస్ ప్రభుత్వానికె దక్కిందన్నారు. ఎలక్షన్లో చెప్పిన హామీలను నెరవేర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గడపగడపకు తిరిగి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి, గ్రామ నాయకులు శ్యామ్ సుందర్ రావు, మల్లేష్, శ్రీధర్, మాజీ సర్పంచ్‌లు లింగమయ్య, రాకేష్, రాములు, పాండురంగారెడ్డి, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి మండల అధ్యక్షులు బీస బాల్ రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, నాయకులు ఎముక రవి, యుగంధర్, పడకంటి వెంకటేష్, సురేష్, గణేష్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్లలో అంబేద్కర్ విగ్రహం శుద్ధి



విగ్రహ శుద్ధి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**జడ్చర్ల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** జడ్చర్ల పట్టణంలోని సిగ్నల్ గడ్డ వద్ద అంబేద్కర్ విగ్రహానికి బిజెపి నాయకులు అంబేద్కర్ విగ్రహ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం అంబేద్కర్ జయంతిని పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి టౌన్ అధ్యక్షులు అమర్నాథ్ గౌడ్,అధ్యక్షులు జగదీష్, ఉపాధ్యక్షులు పవన్, మండల్ నాయకులు జిల్లా నాయకులు బాలవర్ధన్ గౌడ్, రాష్ట్ర నాయకులు ముచ్చర్ల కృష్ణ , బాల కృష్ణ, బిజెపి నాయకుడు వెంకటేష్ పాల్గొన్నారు.

## నేడు అంబేద్కర్ జయంతి

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నేడు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం లోని కొత్త బస్టాండ్ దగ్గర డా.బి.ఆర్ అంబేద్కర్ 134వ జయం తి వేడుకల సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, షెడ్యూల్డ్ కులాలు, తెగ లు, వివిధ సంఘాల ప్రతినిధులు పూల మాల వేసి నివాళులు అర్పిస్తారు.అనంతరం అంబేద్కర్ కళాభవన్‌లో జరిగే సమావే శంలో హాజరవుతారని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సుదర్శన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి షెడ్యూల్డ్ కులాలు, తెగల, సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## బిజెపి కర్ణాటక అధ్యక్షుడిని కలిసిన సాహితీ రెడ్డి



ఎడ్యూరప్పకి పుష్పగుచ్చం అందజేస్తున్న సాహితీ రెడ్డి

**మహబూబ్‌గర్,ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** బిజెపి కర్ణాటకరాష్ట్ర అధ్యక్షుడు బీవైవిజయేంద్రను ఆదివారం బిజెపి మహిళా మోర్చా మహబూబ్‌నగర్‌జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కర్ణాటకలోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందజేశారు. మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అయిన సందర్భంగా ఆమెను విజయేంద్ర అభినందించారు.

## కారుకొండలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

**నవాబుపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కారుకొండ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డా.బాబాసాహెబ్ అంబేద్కర్‌విగ్రహాన్ని ఆదివారం గ్రామబహుజన యువకులు ఆవిష్కరించారు.వక్తలు ఈ సందర్భంగా మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టి అభివృద్ధి పథంలో యువత నడవాలని అంబేద్కర్ ఆశయాలను సమాజంలో కొనసాగాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శులు జిల్లా అధ్యక్షులు, కార్కొండ గ్రామ బహుజన నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని అర్థిక సహాయం

**కల్వకుర్తి,ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని బాల్‌రాం నగర్ కాలనీకి చెందిన మహమ్మద్ మక్బూల్ అలీ అనే వ్యక్తి ఇటీవల క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందారు. మక్బూల్ మృతి చెందడంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మిత్ర ఫౌండేషన్ సభ్యులు రూ.5వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ మాజీ అధ్యక్షులు కుడుముల చంద్రకాంత్ రెడ్డి, అధ్యక్షులు రసూల్ ఖాన్, సభ్యులు రవూఫ్, రమేష్, నాదిరి మల్లేష్, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య చంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రైనేజీ నిర్మాణ పనులు

**ధన్వాడ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** మరికల్ మండల కేంద్రంలో 12వ వాడలో డ్రైనేజీ కాల్వ లేకపోవడంతో ఆ వాడలోని ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా ఉండాలని ఉద్దేశంతో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టారు. సూర్యచంద్ర పౌండేషన్ అధినేత సూర్య మోహన్ రెడ్డి వాడ ప్రజలకు మురుగునీరు ఎక్కువగా నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఇంటి చుట్టుముట్టు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వెంటనే డ్రైనేజీ పైపుల ద్వారా డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టడం ఆ వాడ ప్రజల సమస్యను పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలేమోని రామకృష్ణ,హరీష్ కుమార్,వాడ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

